# నీడ వెనుక నిజం

సి. భారతి

పోస్టుమేన్ ఉత్తరం ఇచ్చి వెళ్ళాడు. ఉత్తరం అందుకున్న కామేశంగారు కాసేపు కనుబొమలు ముడి వేసి చదివి తరువాత చిందులు తొక్కటం మొదలుపెట్టారు.

ఉత్తరం అన్నయ్య దగ్గరనుంచేనా అని అతృతగా చూస్తున్న సుశీలకి తండ్రి చర్య అర్థంకాలేదు.

టేబిల్ మీద ఉత్తరం పెట్టి పెద్ద, పెద్ద అంగలేసుకుంటూ వంటింట్లో ఉన్న భార్యదగ్గరకు వెళ్ళి "నీ కొడుకు చేసిన ఘనకార్యం చూశావా" అన్నారు కామేశంగారు. భర్త వాలకం చూసి హడలిపోయి "ఏం చేశాడండి" అంది శాంతమ్మ నెమ్మదిగా!

"పెళ్ళిచేద్దామయ్యా' అంటే నీ తమ్ముడు వచ్చే సంవత్సరం అని వాయిదా వేసి కూర్చున్నాడు. అక్కడ ఉద్యోగం వెలిగిస్తున్న పుత్రరత్నం ఎవరో అమ్మాయితో తిరుగుతున్నాడట. పెళ్ళికూడా చేసుకున్నాడో, చేసుకోబోతున్నాడో, ఏమో! అక్కా తమ్ముళ్ళిద్దరూ ఏం చేయదలచుకున్నారో చేసుకోండి" అంటూ అక్కడనుండి వెళ్ళిపోయారు కామేశంగారు.

భర్తకీ విషయం ఎలా తెలిసిందో అడగటానికి కూడా ధైర్యం చాలలేదు శాంతమ్మకు.

కామేశంగారు అవతలికి వెళ్ళిన తరువాత కూతురుని చూసి "మీ నాన్నగారు కోపంగా ఉన్నారు ఎక్కడనుంచేనా ఉత్తరం వచ్చిందా సుశీలా" అంది.

"అవునమ్మా హైదరాబాదు నుండి అన్నయ్య ఫ్రెండట ఉత్తరం వ్రాసారు. అన్నయ్య ఎవరో అమ్మాయిని వెంటబెట్టుకొని సినిమాలకి, పిక్నిక్లకి వెళ్ళటం ఎన్నోసార్లు తను చూశాడట అందుకని అన్నయ్య ఎవరి వలలోనూ పడకుండా ముందుగా జాగ్రత్తపడమని వ్రాసారాయన"

"నిజమేనంటావా సుశీ"

"ఏమోనమ్మా నాకేం నమ్మకంలేదు. మన సరళోదినంటే అన్నయ్యకి ఇష్టమే కదా! ఇప్పుడిలా చేస్తాడనుకోను. ఆ ఉత్తరం వ్రాసినాయనకు మనమీద ఇంత దయ ఎందుకు కలిగిందో అర్థం కావటం లేదు. ఒకవేళ అన్నయ్య ప్రవర్తన నిజమే అయినా ఏ సందర్భంలో వెళ్ళాడో"

"అయితే ఆడపిల్లని వెంటబెట్టుకుని తిరగడం నిజమేనంటావా?"

"నాకేం తెలుసమ్మా? నేనిక్కడే ఉన్నానుగా! ఒకవేళ అలా జరిగినా ఏ పరిస్థితుల్లో జరిగిందో అంటున్నాను కాని సరళోదినకు అన్యాయం చేయడమ్మా అన్నయ్య".

తల్లీ, కూతుళ్ళిలా మాట్లాడుకుంటూ ఉండగానే శాంతమ్మ తమ్ముడు రామారావుని వెంటబెట్టుకుని వచ్చి ఉత్తరం చేతికిచ్చారు కామేశంగారు తన బాధ్యత తీరిపోయినట్లుగా!

ఉత్తరం చదివి అయోమయంలో పడి ఆలోచనలో మునిగితేలి "ఇప్పుడేం చేద్దాం బావా" అంటూ తలెత్తి చూసేసరికి ఆ బావగారు అక్కడ లేరు. తిన్నగా వంటింట్లోకి వెళ్ళి అక్కగారి ప్రక్కన కూర్చొని "అక్కా మన వేణు ఇలా చేయటం నిజమేనంటావా?" అన్నాడు రామారావు.

"ఏమోరా బాబూ సుశీలకూడా అలా జరిగుండొచ్చు అంటోంది" అంది శాంతమ్మ.

"ఏ పరిస్థితిలోనన్నా ఎవరినన్నా వెంట బెట్టుకొని వెళ్ళాడేమో నన్నాను కాని అన్నయ్యను గురించి నాకెలాంటి సందేహం లేదు" నొక్కి చెప్పింది సుశీ.

మేనల్లుడే అల్లుడవుతాడని కొండంత ఆశపెట్టుకున్న రామారావుకి "వేణు పట్నంలో ఏ పిల్లనన్నా ప్రేమించాడేమోనన్న ఆలోచన కలిగేసరికి ఒంగాలు వచ్చాయి. పట్నంలో పిల్లనెవ్వ ఎవరిని చేసుకోను అంటాడేమోనన్న సందేహం కలిగేసరికి మనసంతా వేణుమీద నిలుపుకున్న ఆశలు కళ్ళెదుట నిలిచింది. రకరకాల సందేహాలు ఆలోచనలు కలిగేసరికి అతని మొహం దీనంగా నిరుత్సాహంగా తయారైంది.

ఇక శాంతమ్మసంగతి మరీ దారుణంగా ఉంది. ఆ ఉత్తరం సంగతి విన్నతరువాత ఎలా నచ్చచెప్పినా ఆమెకు ధైర్యం వచ్చేటట్లు లేదు

తల్లి, మేనమామ నిరాశ, నిట్టూర్పులలో మునిగి ఉండగా "మామయ్యా ఒక్కమాట" అంది సుశీల.

"ఏమిటి"

"అమ్మకి తెలుసును కాని నువ్వువిను మామయ్యా. ఇప్పుడైనా పూర్తిగా ఉత్తరాన్ని నమ్మక అన్నయ్యని అర్థంచేసుకోవటానికి ప్రయత్నిస్తా వనుకుంటాను"

"నాలుగురోజుల క్రితం స్కూలు నుండి వచ్చి అమ్మా, నాన్న కూర్చొని ఉండగా "అమ్మా మన ప్రక్కింటి పాపక్క పెళ్ళికోసం వాళ్ళ నాన్నగారి చెప్పులరుగుతున్నాయట" అన్నాను అప్పుడే మనింటికి వస్తోన్న పాపక్క ఈమాట విని "నేను నల్లగా ఉన్నానే సుశీ. అందుకని నా పెళ్ళి కోసం మా నాన్నగారి చెప్పులరుగుతున్నాయి నువ్వు తెల్లగా ఉన్నావుగా మీ నాన్నగారి చెప్పులరిగి పోకుండానే నీ పెళ్ళి అవుతుందిలే" అనేసి వెనక్కితిరిగి వెళ్ళిపోయింది

నా మాటలు పూర్తికాకుండానే పాపక్కయిలా అని వెళ్ళటంచూసి బిత్తరపోయాను. నాన్నగారు కోపంతో మండిపడుతున్నారు.

"ఎప్పుడూలేదు. ఇటువంటి మాట ఎందుకన్నావమ్మా" అంది అమ్మ

"నేననలేదమ్మా పాపక్క వాళ్ళ బాబాయికూతురు రేణుక అంటుండగా విన్నాను. ఇంత దగ్గర బంధువులు ఇలా అన్నారేమిటని మీతో చెప్పబోతున్నాను నా మాట పూర్తికాకుండానే పాపక్క వచ్చింది".

"అయ్యో నీవే అన్నావని పాప అనుకుంటుందేమో" అంది అమ్మ

"నేననలేదని వెళ్ళి పాపక్కతో చెప్తానమ్మా".

"ఏమి వద్దు ఊరుకోండి. నేను అనలేదని చెపితే ఎవరన్నారని అడుగుతుంది పాప. దాంతో రేణుక పేరు బయటకొస్తోంది. అయిన వాళ్ళలో మనస్పర్థలు వస్తాయి. బంధువుల్లో పేచీలు పెట్టిన వాళ్ళం అవుతాము. అయితంటే కాసేపు సుశీలనే అనుకుంటారు ఇక ఊరుకోండి" అన్నారు నాన్నగారు

నిజానికి పాపక్కంటే చాలా ఇష్టం నాకు. ఈ మాట నేనే అన్నానని నాతో మాట్లాడదేమో వెళ్ళి నిజం చెప్పాలనిపించినా నాన్నగారి మాటలు గుర్తుకొచ్చి ఆగిపోయాను. రెండురోజులు జరిగాక మామూలుగానే మాట్లాడుతోంది పాపక్క. కాని ఆ మాటలు నేనే అన్నానని అనుకుంటోందికదా! అలా అనుకోవడానికికూడా అవకాశముంది. ఒకరు చెప్పిన మాట కాదు. స్వయంగా తనే వింది. ఆ మాటలు నేను స్వంతంగా అనలేదని ఎలా అనుకుంటుంది? పాపక్క పెళ్ళికి వాళ్ళ నాన్నగారి చెప్పులరుగుతున్నాయని విన్నదేకాని తరువాత నే చెప్పబోయే రేణుక వాళ్ళు అనుకుంటున్నారనే మాట వినలేదు కదా! అలాంటి మాట నేను చెప్పబోయున్నానని ఊహించనుకూడా. అలాంటి మాట నేనంటానా లేదా' అని ఆలోచించకుండానే అపోహ పడింది

"ఇంతకీ ఏమంటావ్" అంది అమ్మ.

"ఏమిలేదు ఇలాగే అన్నయ్య ఫ్రెండుకూడా పొరపాటుపడి ఉండవచ్చు అంటున్నాను"

అమ్మ మొహంలో రవ్వంత ఆశ కనిపించినా అది తాత్కాలికంగానే

(తరువాయి 24 వ పేజీ)

(8 వ పేజీ తరువాయి)

నాగవిద్రోహులతో మంతనాలు ఆపివేయాలి. స్వతంత్ర స్వరాష్ట్రాన్ని కోరుతున్న వారిని దేశద్రోహులుగా ప్రకటించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.

మైకేలుస్కాటు వంటి క్షుద్ర విదేశీ ఏజంట్లను నిర్మోహమాటంగా దేశాన్నుంచి వెళ్ళగొట్టాలి. అజాగళ స్తనంలో తయారయిన శాంతి సంఘాని కేటువంటి ప్రాధాన్యత యివ్వరాదు

నాగ విద్రోహులపై అవలంబించవలసింది కఠినతనం. అది కరువైనందువల్లనే సమస్య యింతగా క్లిష్టదశకు వచ్చింది.

---

## శ్రీ నందలాల్ బోసు

(10 వ పేజీ తరువాయి)

అద్భుతం. నందలాల్ కళాభవనానికి ప్రధానోపాధ్యాయుడైయాడు. ఒక నూతన విధానంలో విద్య నేర్పాడు. ప్రారంభ దశనుండికూడా విద్యార్థులకు చిత్రలేఖనాభ్యాసములో సంపూర్ణ స్వేచ్ఛనిచ్చాడు. బోధనా పద్ధతికి అనుగుణంగా కళా వాతావరణాన్ని రవీంద్రుడు సృష్టించగలిగాడు శాంతినికేతన్‌లో ఉపాధ్యాయ పదవిని నిర్వహించి నందలాల్‌బోస్ ఒక గొప్ప చిత్రకారుడుగను శిష్యుల హృదయ పీఠాన్ని అలంకరించిన గురువుగను, నిరాడంబరుడుగను ఆదర్శజీవిగను ప్రఖ్యాతిచెందెను

నందలాల్ 83 సంవత్సరములు సంపూర్ణ జీవితమునుగడిపి 16-4-'66 న సాయం సమయమున స్వర్గస్థులైరి వారి జీవితం కళాకారులకు ఆదర్శప్రాయమైనది.

## నీడ వెనుక నిజం

(20 వ పేజీ తరువాయి)

ఉండిపోయింది. రా అన్నా. మామయ్య మాత్రం ఏమి మాట్లాడలేదు.

నిన్న ప్రొద్దున సరళొదిన వచ్చి "సుశీ ఒకమాట చెపుతాను ఎవరికి చెప్పొద్దని మొదలు పెట్టి నువ్వు ఎవరినో పెళ్ళిచేసుకున్నట్లు కలొచ్చిందని" చెప్పింది. అలా ఆలోచిస్తున్నావు కాబోలు అందుకే అట్లా వచ్చింది కల. మరేం భయపడకు అన్నయ్యా నీకేం జీనని" ఓదార్చాను. ఇదీ ఇక్కడి పరిస్థితి. నీ తరఫున మాట్లాడినందుకు నాకేం బహుమతి యిస్తావో. నా నమ్మకే అలా మాట్లాడించింది. ఈ ఉత్తరం అందినవెంటనే ఇక్కడకు వచ్చివాలతావని ఆశిస్తున్నాను

ఇట్లు,
నీ చెల్లి, సుశీల.

ఉత్తరం చదివి చిన్నగా నవ్వుతున్నాడు వేణు. కాస్తతీసి రెండే వాక్యాలు వ్రాశాడు. "మామయ్యా నీ కూతురి పెళ్ళికి లగ్నం పెట్టించు రెండు రోజుల్లో వస్తున్నాను.

## నవ్యసాహితీ సమితి

# నవలికల పోటీ

1. నవ్యసాహితీ సమితి, నవలికల పోటీ ఏర్పాటిచ్చినది. నవలిక అరఠావు పేజిలో ఒకవైపు వ్రాయబడి 120 పేజీలు మించరాదు.

2. ఇతివృత్త మేదైన కావచ్చు అనువాదాలు, అనుకరణలు స్వీకరింపబడవు. రచనలు స్వంతివైయుండాలి

3. ఉత్తమ రచనలకు ప్రథమ బహుమతి 150 రూ॥ లు రెండవ బహుమతి 100 రూ॥ లు.

4 బహుమతి పొందిన నవలికలు సమితి ప్రచురించి రచయితలకు పారితోషకము ఇవ్వగలదు.

5. నవలికలు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు.

ప్రధాన కార్యదర్శి
208 న్యూ బోయిగూడ
సికింద్రాబాద్ చిరునామకు పంపవలెను.

# మనవి

కొత్త ప్రకటనలు పంపువారు ఈ క్రింది విషయములు గమనించ గోర్తాం.

అక్షరములు విడివిడిగా వ్రాయ గోర్తాం.

1 వ తేదీ పత్రికలో ప్రచురణ కాగోరు ప్రకటన 25 వ తేదీలోగాను, 15 వ తేదీ పత్రికలో ప్రచురణ కాగోరు ప్రకటన 10 వ తేదీ లోగాను పంపగోర్తాం.